# 18710 వద్ద నిరోధం




**సమీక్ష :** వరుసగా ఐదో వారమూ మార్కెట్‌కు నష్టాలు తప్పలేదు. అంతర్జాతీయ బలహీనతలతో వారాంతానికి సెన్సెక్స్ 18266 వద్ద ముగిసింది. గ్రీస్, ఇటలీ క్రెడిట్ రేటింగ్‌లను రేటింగ్ ఏజెన్సీలు తగ్గించడంతో మార్కెట్ బలహీనంగానే ప్రారంభమైంది. కఠిన ద్రవ్య పరపతి విధానాల నేపథ్యంలో భారత వృద్ధిరేటు కుంటుపడొచ్చన్న అనుమానాల మధ్య విదేశీ సంస్థాగత మదుపుదార్ల(ఎఫ్ఐఐలు) విక్రయాలు కొనసాగాయి. దీనికి తోడు అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండడంతో బుధవారానికల్లా మార్కెట్ 17786 వద్ద 12 వారాల కనిష్ఠానికి పతనమైంది. డెరివేటివ్ కాంట్రాక్టుల చివరి రోజు షార్ట్ కవరింగ్‌తో మార్కెట్‌లో రికవరీ కనిపించింది. కింది స్థాయుల వద్ద కొనుగోళ్లు, సానుకూల అంతర్జాతీయ పవనాలతో సెన్సెక్స్ శుక్రవారం లాభాలతో ముగిసింది.

**ఎఫ్ఐఐల తీరు }** ఎఫ్ఐఐలు రూ.626 కోట్ల నికర కొనుగోళ్లు చేయగా.. రూ.59 కోట్ల మేర నికర కొనుగోళ్లు చేశారు.

**రంగాల వారీగా }** ప్రభుత్వం సబ్సిడీ భారం తగ్గించాలన్న యోచనలో ఉందన్న వార్తల మధ్య చమురు-సహజ వాయువు రంగం రాణించింది. మన్నికైన వినిమయ వస్తువులు, బ్యాంకింగ్ షేర్లలో తక్కువ స్థాయిల్లో కొనుగోళ్లు కనిపించాయి. బలహీన కార్పొరేట్ ఫలితాలతో విద్యుత్ షేర్లు అధికంగా బలహీనపడ్డాయి. ఇన్ఫోసిస్ వీసాలపై దర్యాప్తు చేపడుతుండడంతో ఐటీ స్క్రిప్‌లు డీలా పడ్డాయి. భెల్ ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ ప్రకటన నేపథ్యంలో యంత్ర పరికరాల షేర్లు దిగజారాయి.

**లాభపడ్డ, నష్టపోయిన షేర్ల నిష్పత్తి 3:2గా ఉండడం తక్కువ స్థాయిల వద్ద కొనుగోళ్లు జరగడాన్ని సూచిస్తోంది.**

**ఈవారం అంచనా }** అంచనా వేసినట్లుగానే గత వారం మార్కెట్ అధిక ఊగిసలాటకు గురైంది. 12 వారాల కనిష్ఠాన్ని తాకింది. ఈ వారం సెన్సెక్స్ 18430 స్థాయి పైన ముగిస్తే స్వల్పకాల అధోముఖ గమనాన్ని అంచనా వేయొచ్చు. కాగా, 60 రోజుల చలన సగటు(డీఎమ్ఏ) అయిన 18710 స్థాయి వద్ద కీలక నిరోధ స్థాయి ఉంది. ఒకవేళ సెన్సెక్స్ 17971 కింద ముగిస్తే స్వల్పకాలంలో మరింత బలహీనతలు కనిపించొచ్చు.

**ప్రభావిత అంశాలు }** ఎఫ్ఐఐలు నాలుగు వారాల విక్రయాల తర్వాత గత వారం కొనుగోళ్లు చేశారు. ఈ ధోరణి కొనసాగితే రికవరీ ఉండొచ్చు. 31న విడుదలయ్యే భారత జీడీపీ గణాంకాలు మార్కెట్ దిశను నిర్దేశించవచ్చు. ఆర్థిక ఫలితాలు, వాహన విక్రయాలు, సిమెంటు ఉత్పత్తి, టెలికాం వినియోగదార్లు, ఎగుమతులు- దిగుమతుల గణాంకాలు మార్కెట్‌ను ప్రభావితం చేయొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం మరింత పెరిగితే ప్రతికూలతలు కనిపించవచ్చు.

**తక్షణ మద్దతు స్థాయిలు:** 18072, 17971, 17786;

**తక్షణ నిరోధ స్థాయిలు:** 18430, 18583, 18710

18710 వద్ద మార్కెట్ బలమైన నిరోధాన్ని ఎదుర్కోవచ్చని అంచనా.

–సతీశ్ కంతేటి, జెన్ మనీ